# పుష్పలతోఁట.


| | | |
|---|---|---|
| 1. | ఆశ్రమప్రాంతములు. | 1 |
| 2. | సెలయేఱు. | 5 |
| 3. | చంద్రుఁడు. | 6 |
| 4. | అభిలాష. | 7 |
| 5. | కోకిల. | 8 |
| 6. | భారతీ! | 12 |
| 7. | కవి-అభినవస్వర్గము. | 13 |
| 8. | మందమారుతము - ఝంఝామారుతము. | 17 |
| 9. | ఆంధ్రుఁడా ! | 21 |
| 10. | భావకవి. | 23 |
| 11. | సినీమా ప్రదర్శనము. | 26 |
| 12. | జన్మభూమి. | 28 |
| 13. | ప్రకృతిదృశ్యము. | 31 |
| 14. | స్వప్నదృశ్యము. | 35 |
| 15. | పశ్చాత్తాపము. | 39 |
| 16. | మహాత్ముఁడు. | 41 |
| 17. | శాపము. | 43 |
| 18. | విలాసిని. | 45 |
| 19. | ప్రభాతము. | 49 |
| 20. | అగురువత్తి. | 53 |
| 21. | సాంత్వనము. | 54 |
| 22. | విస్మృతి. | 55 |
| 23. | పుష్పాపచయము. | 57 |
| 24. | ఇంద్రచాపము. | 60 |

25. అంధబాలుఁడు. 61
26. ప్రార్థన. 63
27. పంచవన్నెల చిలుక 64
28. మహాసాహసి. 67
29. ప్రియాగమనము. 68
30. ధైర్యస్థాపన. 69
31. సురుచి. 70
32. నా ప్రేమసి. 73
33 మృగతృష్ణ. 74
34. సుందరి. 75
35. మెఱుపుదీఁగ. 76
36. సౌందర్యలుబ్ధుఁడు. 77
37. నామనఃప్రవృత్తి. 78
38. పుణ్యపాపములు. 80
39. కురంగము. 84
40. ద్వీపాంతరవాసము. 85
41. భీతి. 87
42. అపచారము 88
43. బాల్యస్మృతి. 89
44. సందర్శనము. 91
45. కృతఘ్నత. 92
46. మృత్యువు. 93
47. దైవము. 94
48. వేదన. 95
49. వరము. 96
50. తృణకణములు. 97

గీ. తీరుతీరైన చల్వపందిళ్లు వేసి
రీతి రీతిఁ బూఁదోరణల్ ప్రేలఁగట్టి
వలయు సర్వసన్నాహంబు సలుపఁబడెను
అచట నానందలక్ష్మికి కల్యాణమునకు

గీ. ఒక్కవృక్షంబునకుఁ బూచి యున్నపువ్వు
లొక్కచేనిలోపలఁ బండియున్నపంట
ఒక్కగనియందు జనియించియున్న మణులు
ఈ ప్రదేశానఁ జరియించు నెల్లమంది

శా. సాయాహ్నంబునఁ గొండనాఁగుదరినిన్ సాంధ్యక్రియల్ తీర్పనాఁ
డేయేసాధనలాచరించుకొనిరో ? యేక్షొత్రంలంగాంచిరో ?
ఆయాహానివచించుకొం చుఁజనుచుండ్రదంధమ్ముకాఁగామునుల్
మాయంబోలెను ముండ్లకొమ్మలను దన్నాగాననుత్తించుచున్

ఉ. మావిచిగుళ్లఁగాని సుకుమారలతాతతియందుఁగాని క్రొ
త్తావులు జల్లు పుష్పములతండములందునఁగాని తోఁచునా
చేవ మనోహరత్వమునుశ్రీయుఁగనుంగొనరాదొకింతయున్
దేవళమందుఁ గన్పడెడు దేవునిమోమున నేమిచిత్రమో !

కం. యువతులు యువజనములు నుం
బున్నఁ బొదలఁజేరి పాఠములు చదువుచు రా
త్రి విశేషంబుగఁబోఁగాఁ
బవళింతు రశంకితముగఁ బార్శ్వములందున్.

దోఁకలెత్తుక పఱచు నాదూడలవిగో!
పైరుమేయుచుఁ బచ్చికపట్ల బంతి
వాఁకె నెదురైన వెలుగులం గాదకుటిక్రె
నగిరి దుముకుచున్నవి మృగములవిగో!

తలనుఁ బైకెత్తి యిఁక పియుత్తలముఁ గనుచు.
పల్లటీల్వేయుచును మేసుపంక్తి దాఁటి
పోవుచున్నవి యేలోకమునకో, యింక
మరల మనకగపడవు పావురములవిగో!
రెక్కలను జాఁచుకొని యంతరిక్షసీమఁ
గనఁగ వలయాకృతిఁ జరించు గ్రద్దలవిగో!
ముక్కుతోఁ బట్టి సన్ననిపుడక యొకటి
యాకసమునందు బరువెత్తు కాకి యదిగో!
యిదిగో! యీవైపు దృష్టి పాఱించి కనుఁడు.
ఇప్పటప్పటఁ దిరుగాడి యెరను దెచ్చి
పాత్రమునఁ గిచకిచలాడు చహముహాంక
డాసి నోటినిఁ దెఱచు పిల్లలకు నోటఁ
జొనిపి తమనోటియెరనిచ్చు శుకములవిగో!
కాయలను గొట్టివేయుచు గంతులిడుచు
నుల్లసమునఁ జెట్లఁ జరించు నుడుతలవిగో!
చెపుగా గడ్డిపట్టిన యెడ్లు నవిగో!
మిటమిటని మిట్టిపడుచుండె మిడుతలవిగో!

# మహాత్ముఁడు

క. జనుషాంధులకుం గన్నులు,
వనస్పతి వితతికిం బుష్పభాగ్యమ్మును, మో
క్షనిధిం దరిద్రఁగ సిద్ధాం
జనముం దయచేసినావు; చాలు మహాత్మా!

సీ. ప్రాక్పశ్చిమాశలై వర్తిల్లు హిందూ మ
హమ్మదీయులకు నైక్యంబుఁ గూర్చి
చిరకాలగతమహాస్పృశ్యతావృక్షంబుఁ
గూఁకటివేళ్ళతోఁ గుళ్ళగించి
పట్టి పల్లార్చుచున్నట్టి మద్యపిశాచ
మునకు నుచ్చాటనంబును వచించి
శల్యాశల్యమునాఁటి శక్తిముల్చిన దాస్య
దుర్రోగమునకు మందును రచించి

గీ. మతగురుండవా? శెట్టివో? మాంత్రికుఁడవా?
వైద్యుఁడవా? యను సంశయంపఱచినావు.
ఉద్ధరించితి మమ్ము మహోద్యమమునఁ
దండ్రి! దండంబు మోహన దాసగాంధి!

గీ. ప్రబల దేశదారిద్ర్య జ్వరంబుఁ శాఁప
వచ్చి మందిచ్చినావు ధన్వంతరిగతి

3

దృష్టిఫలమును గాంచక దిక్కుఁగానక
పరితపించు ప్రాణులకెల్లఁ గలఁపు దీఱ
ముద్దులను మూటగట్టెడు మూర్తితోడ
నుదయశైలంబుపయి సూర్యుఁ డుదయమొందుఁ
బ్రత్యహముఁ బ్రాఁతవడుచున్న ప్రకృతికెల్లఁ
గుందనపుఁబూఁతఁ బూసి క్రొంగ్రొత్తఁ జేయఁ
గిరణములకుంచెఁ గైకొని యరుగుదెంచు
చుండె మెలమెల్ల నతఁడు నేత్రోత్సవముగ

౪

చిన్నచిన్న కెలుఁగిళ్ళను జీల్చికొనుచు
మేటిమింటియెడారిని దాఁటుకొనుచుఁ
బర్వతంబులపై కెగఁబ్రాఁకుకొనుచుఁ
బచ్చికబయళ్ళఁ బేరెంబువాఱుకొనుచు
నెల్లచెఱువుల నదులను నిండుకొనుచు
బాలభానునికిరణముల్ వచ్చి వచ్చి
దారిప్రక్కను జెట్లక్రిందఁ బరున్న
భిక్షువులబిడ్డలను ముద్దుపెట్టుకొనుచు
మాటలాడుచు, నవ్వించు, చాటలాడు,
చయ్యాయిరహస్యములు చెప్పు చాత్మసదన
ములకు రమ్మని పిలుచుచుఁ బూర్ణమైత్రి
జూపుచున్నట్టులున్నవి చూడఁజూడ.

నచలితానంద మయ హృదయంబుతోడ
బాష్పజలపూర్ణ నేత్ర కుంభములతోడ.

౫

గీ. ఓ అయస్కాంతమా! సువర్ణోత్కరంబు
మణిసముచ్చయముండిన గనులఁ గానవు;
నాయయఃఖండమందు ననశ్వరమగు
ప్రేమ నీ కెట్లు కలిగె? వర్ణింపఁ జాల.

గీ. ఓమహారాజ! రజతసముజ్జ్వలములుఁ
గాంచనములగు పాత్రముల్ కలిగియున్న
నాదుమట్టిగలంతియ మీఁద నీకు
నేల యవ్యాజకృపగల్గె? యెఱుఁగఁ జాల.

గీ. ఓయి! వైణిక వాంశిక గాయకాళి
చూపి తమతమ సంగీత నైపుణంబు
నిన్ను నానందపఱచుచు నున్న నేల
నాదు కూన రాగము విను నాదరంబు?

౬

గీ. అలలు కాలసర్పము పడగల విధానఁ
బైకి నాల్కలు గోరియు వచ్చుచుండె;
యముని సైనికసందోహమనఁ దిమింగి
లాది జంతువుల్ తట్టుముట్టాడుచుండె;

